## :: "సుందరకాండ పఠనం" – శ్రీ త్యాగరాజ స్వామివారి కృతి – 23.01.2022 ::

**01.** పల్లవి : వందనము రఘునందన సేతు ।
బంధన భక్త చందన రామా ॥ ॥ వందనము ॥

**02.** చరణం : శ్రీదమా నాతో వాదమా నే ।
భేదమా ఇది మోదమా రామా ॥ ॥ వందనము ॥

**03.** చరణం : శ్రీరమా హృచ్చారమా బ్రోవ ।
భారమా రాయబారమా రామా ॥ ॥ వందనము ॥

**04.** చరణం : వింటిని నమ్మికొంటిని శర- ।
ణంటిని రమ్మంటిని రామా ॥ ॥ వందనము ॥

**05.** చరణం : న్యాయమా నీకాదాయమా ఇంక ।
హేయమా మునిగేయమా రామా ॥ ॥ వందనము ॥

**06.** చరణం : క్షేమము దివ్య ధామము నిత్య ।
నేమము రామ నామము రామా ॥ ॥ వందనము ॥

**07.** చరణం : వేగరా కరుణాసాగరా శ్రీ ।
త్యాగరాజ హృదయాగారా రామా ॥ ॥ వందనము ॥

\- - -